విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

ఎన్నికల హామీలు అమలు చేస్తామని ప్రకటించాలి

విశాలాంధ్ర - తణుకు : ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటనలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ప్రకటన చేయాలని సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు , ఏరియా కన్వీనర్ టి అప్పలస్వామి లు డిమాండ్ చేశారు. సిపిఐ తణుకు పట్టణ సమితి అద్వర్యం లో మోడీ విశాఖ పర్యటనని నిరసిస్తూ స్థానిక నరేంద్ర సెంటర్ లో శుక్రవారం ధర్నా నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు , ఏరియా కన్వీనర్ టి అప్పలస్వామి మాట్లాడుతూ , మోడీ విశాఖ పర్యటన సందర్భంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయనని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో గుబ్బల వెంకటేశ్వరరావు, బండి సత్యనారయణ, తుట్ట అంబిరాజు, బొద్దాని మురళీ కృష్ణ , అప్పారి శ్రీను , పెండ్యాల దత్తాత్రేయ ప్రసాద్ , బొద్దాని కృష్ణ కిషోర్ , నమ్మి ప్రసాద్ , పులపర్తి సత్యనారయణ , పతివాడ రాంబాబు , నూనె రాధ క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు

విశాలాంధ్ర - తాడేపల్లి గూడెం : ప్రధాని మోడీ రాష్ట్రంలో పర్యటించే అర్హత లేదని సిపిఐ ఏరియా కార్యదర్శి మండల నాగేశ్వర రావు అన్నారు. మోడీ విశాఖ పట్నం వస్తున్న సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద సిపిఐ నాయకులు నిరసన తెలియజేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ గో బ్యాక్, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మండల నాగేశ్వర రావు మాట్లాడుతూ విశాఖ ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా తెగ నమ్ముతున్నారని ఆరోపించారు. వాగ్దానం చేసిన హామీలు నెరవేరని పక్షంలో సిపిఐ తరఫున పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లం రాము , తాడికొండ గంగా భవాని , వడ్డది మేరీ తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల నిరసన

విశాలాంధ్ర- చింతలపూడి : ప్రధాని మోడీ విశాఖపట్నం నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలో సిపిఐ, సిపిఎం అధ్వర్యంలో నిరసన, ర్యాలీ, ధర్నా నిర్వహించారు. విభజన హామీలు నెరవేర్చాలని, సేవ్ విశాఖ ఉక్కు, ప్రైవేటీకరణ సేవ్ పబ్లిక్ సెక్టర్,గో బ్యాక్ మోడి నినాదాలు ఈ సందర్భంగా సిపిఐ సినియర్ సిపిఐ నాయకులు ఎం.వసంతరావు, టి. బాబు, బి.వజ్రం, సీపియం నాయకులు ఆర్ వియస్ నారాయణ,బాబు తదితరులు మాట్లాడుతూ విభజన హామీలు నెరవేర్చి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఉపసంహరిం చాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన ఉత్తరాంధ్రకు ప్రత్యేక నిధులు కేటాయించి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. విశాఖ రైల్వే జోన్ పై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు చెల్లించాలి
- సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర - తాడేపల్లి గూడెం : బాణసంచా పేలుడు సందర్భంగా మృతి చెందిన కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని సిపిఐ తాడేపల్లిగూడెం ఏరియా కార్యదర్శి మండల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కడియొద్ద గ్రామం వద్ద బాణసంచా పేలిన కర్మాగారాన్ని సిపిఐ నాయకులు ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్సగ్రేసియో చెల్లించి, పక్కా ఇల్లు నిర్మించి, ప్రభుత్వ వుద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిర్వాహకులు సరైన జాగ్రత్తలు పాటించకుండా, నీకు పేలుడు పదార్థాలు నిర్వహించడం వలన ప్రమాదం సంభవించిందన్నారు. కూలీలతో గ్రామం లేకుండా నిర్మిత సమయంలో కర్మాగారాన్ని మూసివేయకుండా, రాత్రి సమయంలో పని చేయించడం వలన ఈ సంఘటన జరిగిందన్నారు. యాజమాన్య నిర్లక్ష్య వైఖరి కారణంగా మరణాలు సంభవించాయని ఆరోపించారు. అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా ఉందన్నారు. విధులలో నిర్లక్ష్యం వహించిన పంచాయితీ ,రెవిన్యూ , ఫైర్ ,పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. సందర్శించిన బృందంలో సిపిఐ నాయకులు అల్లం రాము ,తాడికొండ గంగా భవాని ,వడ్డది మేరీ,కృష్ణ, కె ఎన్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మే రిపో జాన్ రాజు ఉన్నారు.

జిల్లాస్థాయి యువజనోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర- ఏలూరు : జిల్లాస్థాయి యువజనోత్సవాలను స్థానిక సెయింట్ థెరిస్సా కళాశాలలో శుక్రవారం శాసన మండలి సభ్యులు షేక్ సాబ్జి, దెందులూరు శాసన సభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి, జిల్లా రెవిన్యూ అధికారి ఎవివి సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. తొలుత మౌలానా అబుల్ కలాం అజాద్ 135వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి ఎవివి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ యువత మంచి మార్గం వైపు పయనించేందుకు యువజనోత్సవాలు దోహదపడతాయన్నారు. ప్రతియేట జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజనోత్సవాలు నిర్వహించబడతాయని ఇందులో జిల్లాయువత ప్రతిభ కనబరచాలన్నారు. దెందులూరు శాసన సభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ యువతలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు యువజనోత్సవాలు దోహదపడతాయన్నారు. శాసన మండలి సభ్యులు షేక్ సాబ్జి మాట్లాడుతూ జిల్లాస్థాయి యువజనోత్సవాలు యువతలో స్ఫూర్తిని నింపుతాయన్నారు. యువజన సర్వీసుల శాఖ సెట్ వెల్ సిఇఓ యండిహెచ్ మెహరాజ్ మాట్లాడుతూ యువతకు యువజన సర్వీసుల శాఖ ద్వారా అందిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధికారి డి. కిషోర్, పర్యాటక మేనేజరు ఎస్. పట్టాభిరామన్న, సెయింట్ థెరిస్సా కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై దాడులు

దాడులు చేస్తున్న పోలీసులు

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెం బ్రాందీ షాపు సమీపం లో బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై ఎస్ఐ చెన్నారావు దాడి చేశారు. మద్యం సేవిస్తున్న నలుగురిని పట్టుకుని వీరిపై కేసులు నమోదు చేశారు. బ్రాందీ షాపు, సమీపంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

మోదీ విశాఖపట్నం పర్యటన సిగ్గుచేటు

వామపక్షాలు

విశాలాంధ్ర -భీమవరం : రాష్ట్ర విభజన సందర్భంగా ఏపీకి ఇచ్చిన ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు పూనుకుంటూ రాష్ట్రానికి పదే పదే అన్యాయం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్రంలో పర్యటించే నైతిక అర్హత లేదని, విశాఖ పర్యటన సిగ్గుచేటని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా నాయకుడు దండు శ్రీనివాసరాజు, సీపీఐ భీమవరం పట్టణ కార్యదర్శి సి.హెచ్ రంగారావు, సీపీఎం నాయకులు జెఎన్ వి గోపాలన్,పి.వాసుదేవరావు అన్నారు. నరేంద్రమోడీ విశాఖ పర్యటనకు నిరసనగా వామపక్షాల రాష్ట్ర వ్యాపిత పిలుపుమేరకు శుక్రవారం భీమవరం ప్రకాశం చౌక్ వద్ద సీపీఐ, సీపీఎం, ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో ఏపీకి అన్యాయం చేసిన మోడీ గోబ్యాక్ అంటూ నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన,ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి పట్ల నరేంద్రమోడీకి చిత్తశుద్ధి వుంటే పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన రాష్ట్ర ప్రత్యేక హోదా,విభజన హామీలు అమలు జరుపుతామని, విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తామని విశాఖ పర్యటనలో మోడీ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.మోడీ అధికారంలోకి వచ్చిన ఎనిమిది న్నరేళ్ళలో ఏపీకి ఇచ్చిన విభజన హామీలు ఒక్కటి కూడా అమలు జరుపలేదన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి ఇస్తామన్న బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ, గంగవరం పోర్టు,కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి, రెవెన్యూ లోటు భర్తీకి నిధులు, విశాఖ రైల్వే జోన్ దేనికీ నిధులు ఇవ్వని మోడీ విశాఖ పర్యటనకు రావడం సిగ్గు చేటన్నారు. ఏపీ ప్రజలను వంచించి దగాచేసిన నరేంద్రమోడీని నిలదీయకుండా వైసిపి, టిడిపి,జనసేన పార్టీలు మోడీ అడుగులకు మడుగు లొత్తడాన్ని రాష్ట్ర ప్రజలు అసహ్యించు కుంటాం న్నార న్నారు. రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టి మోడీని ప్రసన్నం చేసుకునేందుకు పోటీపడడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అన్నారు.ఇప్పటికైన వైసిపి, టీడీపీ, జనసేన పార్టీలు కళ్ళు తెరవాలని రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు అమలుకు ఉద్యమించాలని కోరారు.నిరసన ప్రదర్శన, ధర్నాకు మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, వామపక్షాల నాయకులు వైకుంఠం,వెంకటపతిరాజు,వైవి ఆనంద్,ఆకలి రాము,పాలా త్రిమూర్తులు, యాకోబు తదితరులు ఆధ్వర్యం వహించారు.

ప్రధాని మోదీకి ఏపీలో పర్యటించే అర్హత లేదు

- వామపక్షాలు

విశాలాంధ్ర - ఏలూరు : రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన ప్రధాని మోడీకి ఆంధ్రప్రదేశ్ లో పర్యటించే అర్హత లేదని వామపక్షాలు ఉద్ఘాటించాయి. ప్రధాని మోడీ విశాఖ పర్యటన సందర్భంగా నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ కూడలి వద్ద నిరసన తెలియజేస్తూ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. మోడీ గో బ్యాక్, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు, విభజన హామీలు అమలు చేయాలి అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ ధర్నాలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి యు వెంకటేశ్వరరావు (యు.వి), సిపిఎం నగర కార్యదర్శి పళ్ళెం కిషోర్, మాట్లాడుతూ కేంద్రం లో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి పదేపదే అన్యాయం, మోసం, ద్రోహం చేస్తుందని విమర్శించారు. గత పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మోడీ ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ కేంద్రంగా వాల్తేరు రైల్వే డివిజన్, వెనుకబడిన ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టు పూర్తి తదితర అంశాలపై వాగ్దానం చేసి అధికారం చేపట్టి 8 సంవత్సరాలు గడిచినా ఎన్నికల హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం తలపెట్టారన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక రైల్వే జోన్ ప్రకటనలకే పరిమితమై శంకుస్థాపన కూడా నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహించడం పై రాష్ట్ర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి కార్పొరేట్ శక్తుల వద్ద మోడీ మోకరిల్లుతున్నారని ఎద్దేవా చేశారు. ఎందరో త్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తూ బడా పెట్టుబడిదారులకు మోడీ దాసోహం అంటున్నారన్నారు. ఇప్పటికైనా విభజన హామీలు నెరవేరుస్తామని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయమని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రకటించి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి నిధులు కేటాయిస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్య త్తులో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, కొండేటి బేబి, పోలా భాస్కర్, మావూరి విజయ, అడ్డగర్ల లక్ష్మి ఇందిర, బుగ్గల ప్రభాకర్, పాటేలు పెంటయ్య, గేదెల నాగేశ్వరరావు, ఎం ఏ హకీం, కడుపు కన్నయ్య, బళ్ళ కనకదుర్గారావు, దుగ్గిపోగు రాజాలాల్, వీర్ల జగన్నాథం, పి నూకరాజు, జి అప్పారావు, వై శ్రీను, జనపాల పోతురాజు, కే రవి, శేషు, నాగరాజు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు బద్దా వెంకటరావు, కాకర్ల అప్పారావు, ఎం రాము, ఎర్ర శ్రీను, నూకరాజు, రమణ, విజయ్, లక్ష్మణ్, ఆర్ జాన్, ఆర్ అప్పారావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, గంగరాజు, బుజ్జి బాబు, క్రాంతి, గంగాధర్, వెంకట్, శ్రీను, లక్ష్మణుడు, సిపిఎం నాయకులు బి. సోమయ్య, కె. శ్రీనివాస్,బి. జగన్నాథం, సాయిబాబా, కోటేశ్వరరావు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవన నిర్మాణాలు నెలాఖరుకు పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు : ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పలు మండలాల గ్రామ సర్పంచ్ లు, యంపిడిఓలు, ఈవోపిఆర్డిలు, పంచాయితీరాజ్ ఇంజనీర్లు, తదితరులతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతి, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ షెడ్డుల నిర్మాణం, నిర్వహణ తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనులు ప్రగతిపై రోజువారీ పర్యవేక్షణ ఉండాలన్నారు.

నిర్దేశిం చిన సమయంలో పనులు ప్రారంభం కాకపోయినా, పూర్తిచేయకపోయినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సాలీడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ షెడ్ల నిర్మాణం, నిర్వహణపై కలెక్టర్ సమీక్షిస్తూ ఘన వ్యర్థాల నిర్వహణ గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. చెత్తనుంచి ఎరువులు తయారుచేయించి పంచాయితీలు ఆదాయం పొందే విధంగా యూనిట్ల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. సాలీడ్ వేస్ట్ మెనేజ్ మెంట్ షెడ్లు అన్నిపూర్తిస్థాయి నిర్వహణలో ఉండాల న్నారు. నిర్మాణంలో ఉన్న వాటిని, మరమ్మత్తులు చేస్తున్నవాటిని పూర్తిచేసి నవంబరు నెలాఖ రుకల్లా సిద్ధం చేయాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ కె. రవికుమార్, డిపిఓ ఎస్. బాలాజీ, డిఆర్డిఏ పిడి విజయరాజు, డ్వామా పిడి డి. రాంబాబు, పంచాయితీరాజ్ ఇంఛార్జి ఎస్ఇ ఎంవి రమణమూర్తి, డిఎల్ డిఓ రమణ, పలు గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పర్యటనకు మోదీ అనర్హుడు

విశాలాంధ్ర - నూజివీడు టౌన్ : ప్రధాని మోడీ రాష్ట్రంలో పర్యటనకు అనర్హుడని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు అన్నారు. మోడీ పర్యటనకు నిరసన తెలియజేస్తూ శుక్రవారం సిపిఐ, సిపిఐ(ఎం),ఏఐటియుసి, సిఐటియుల ఆధ్వర్యంలో స్థానిక చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో కార్యకర్తలు మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ విశాఖపట్నం ఉక్కు కర్మాగారం 32 మంది అమరుల త్యాగాలతో సాధించుకున్నదని దీనిని ప్రైవేటు రంగానికి అప్పగించటం దుర్మార్గపూరితమని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగంలోని ఆస్తులన్నిటిని ప్రైవేటు పెట్టబడు దారులకు దారాదత్తం చేస్తున్నదని ఇది దేశ స్వావలంబనకు విరుద్ధమన్నారు . సిపిఐ ఎం నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెద్ద ఎత్తున ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయుటకు పూనుకున్నదని, ప్రజాప్రయోజనాల కన్నా కార్పొరేట్ల ప్రయోజనాలకి ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే ఉద్యమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొవాలని కోరారు. సిపిఐ పట్టణ కార్యదర్శి చాట్ల పుల్లారావు, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి శిఖా ఆకాష్ ,ఏఐటీయూసీ నాయకులు బోను చంద్రావు, కే కృష్ణ, తాడి సత్తిబాబు, కోలా రామ్మూర్తి, వెంకటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రవీణ్, సిపిఎం నాయకులు జి రాజు, నిమ్మగడ్డ నరసింహ, మరియదాసు,పి ఎ సి ఎస్ కార్మిక నాయకులు ముఖర్జీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర-తణుకు: మండలంలోని దువ్వ 2, ముద్దాపురం , కోనాల, రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జాయింట్ కలెక్టర్ జె వి మురళి , నర్సాపురం సబ్ కలెక్టర్ యం. సూర్యతేజ తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు, ఎం పి డి ఓ , మండల వ్యవసాయ శాఖ అధికారి , రైతు భరోసా కేంద్ర సిబ్బంది , రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

మోదీ రాష్ట్ర పర్యటన సిగ్గుచేటు

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం : దేశంలోని ప్రభుత్వ ఆస్తులన్నీ ప్రైవేట్ వ్యక్తులకు,సంస్థలకు ధారాదత్తం చేస్తున్న ప్రధాని మోడీ రాష్ట్రంలో పర్యటించడం సిగ్గుచేటని సిపిఐ మండల కార్యదర్శి జెవి రమణ రాజు విమర్శించారు. శుక్రవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మోడీ గో బ్యాక్, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు ఇచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జేవి రమణ రాజు, సీపీఎం మండల కార్యదర్శి ఎం.జీవరత్నం,న్యూ డెమొక్రసీ జిల్లా నాయకుడు కే.వీ.రమణ,ఎం సీపీఐ నాయకుడు పెన్మెత్స అప్పలరాజు లు మాట్లాడుతూ విభజన సమస్యలు పరిష్కరించని ప్రధాని మోడీ విశాఖకు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నరంటూ విమర్శించారు.విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.ఆంధ్ర ప్రదేశ్ కి ప్రత్యేక హోదా కల్పించాలన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో ఝాన్సీ రాణి కి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కుంచె వసంత రావు,మండల కమిటీ సభ్యులు చిట్టూరి వెంకటేశ్వర రావు, గొలిమే బాల యేసు,తాళ్లూరి నాగరాజు,కుమ్మరికుంట మంగారావు,సీఐటీయూ మండల కార్యదర్శి షేక్ సుభాషిణి,వంగా గోపీ,పఠాన్ మస్తాన్,పి.సూర్యారావు, పీడీఎస్ యు నాయకులు బన్నీ,వినోద్,గోగుల పండు, జి.శ్రీను,ఇఫ్టు నాయకులు తమ్మ సోమలింగా ,మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు .

నవరత్నాలతో ప్రయోజనం శూన్యం

విశాలాంధ్ర- నూజివీడు : నవరత్నాలలో ప్రజలకు జరిగిన ప్రయోజనం కన్నా నష్టం ఎక్కువ అని నూజివీడు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్ఛార్జి మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన.వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు పట్టణంలోని ఎంఆర్ అప్పారావు కాలనీలో మన ఇంటికి మన ముద్దరబోయిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు గారు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తలపంటి రాజశేఖర్, పట్టణ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మండా శ్రీనివాసరావు,మాజీ కౌన్సిలర్ కందుపల్లి చేన్నారావు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీరకుమార్,వార్డ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి మోహన్ రావు,రాష్ట్ర డ్వాక్రా అంగన్వాడీ సాధికార కమిటీ సెక్రటరీ సయ్యద్ నజీమా, దంగుడు బియ్యం గోపి,రెడ్డి శ్రీనివాసరావు, మరడా దుర్గారావు, రామనోల్ల సురేష్,గంట శ్రీకృష్ణ ఎస్కేమున్నా,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి: నారా లోకేష్

విశాలాంధ్ర - నరసాపురం :పార్టీ అభివృద్ధికి పాటుపడాలని, కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ అన్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి పోలవరపు కమల సుభాష్ తెలిపారు. త్వరలో ఏపీ లో లోకేష్ చేపట్టనున్న పాదయాత్ర విజయవంతం కావాలని తాము శుభాకాంక్షలు తెలిపామన్నారు. భవిష్యత్తులో టీడీపీ అధికారం లోకి రావడం ఖాయమని కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని లోకేష్ సూచించారన్నారు. లోకేష్ ను శుక్రవారం మంగళగిరిలోని ఆయన నివాసంలో సుభాష్ తోపాటు తీర ప్రాంత మత్స్యకార నాయకుడు టిడిపి నేత వాతడి ఉమామహేశ్వరరావు, 31 వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి, ప్రవీణ్ కుమార్ తదితరులు కలిశారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉపసంహరించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ రంగంలోనే ఉంచాలని సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. మోడీ గో బ్యాక్, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు ఇచ్చారు.ఈ సందర్భంగా జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి పేద ప్రజల ఖాతాలలో నగదు జమ చేస్తామని చెప్పి నమ్మించి మోసం చేశారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టుకు ప్రత్యేక నిధులు ఇచ్చి జాతీయ ప్రాజెకుగా ప్రకటించారు తప్ప ప్రాజెక్టును పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే ఉంచాలని, ప్రైవేటీకరణ ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎస్ కే బాజీ, సీనియర్ నాయకులు దుగ్గిరాల నారాయణరావు, వెలగా నాని, ఎస్ గిరి, కోరుకొల్లు నాగరాజు, చంద్రశేఖర్, మట్ట రామకృష్ణ, ఇళ్ల.నర్సయ్య, పులపాకుల పండు, పత్తిపాటి గంగరాజు, వెంకటేష్, గోపి ,రాంబాబు, చింతలపూడి దుర్గారావు, గోపాలం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన మోదీ

విశాలాంధ్ర -నరసాపురం : ప్రధాని మోడీ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని సిపిఐ మండల కార్యదర్శి నెక్కంటి క్రాంతి కుమార్ అన్నారు. మోడీ విశాఖ పర్యటన నిరసిస్తూ మల్లవరం లంక దిడ్ల వారి వీధిలో సిపిఐ స్థూపం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ విభజన హామీలు అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. విశాఖ రైల్వే జోన్, రాజధాని నిధులు, పోలవరం ప్రాజెక్ట్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లవరం లంక సిపిఐ గ్రామ కార్యదర్శి దిడ్ల శేఖర్, యనమదుర్తి నాగేశ్వరావు, కడలి పెద్దిరాజు, వేదంగిరాజు, దిడ్ల పపాయమ్మ, రామచంద్ర రావు తదిరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న అధికారులు

విశాలాంధ్ర - లింగపాలెం : జగనన్న ఇళ్ళ కాలనీలో నిర్మాణాలు చేసు కునేందుకు లబ్దిదారులు ఆసక్తి చూపకపోవడటంతో వీరికి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని తహశీల్దార్ మురళీకృష్ణ చేపట్టారు. శుక్రవారం లబ్దిదారులతో సమా వేశం నిర్వహించారు. సర్పంచ్ తాడేపల్లి శాంతారావు, గ్రామ పెద్ద ఇనుగంటి సతీష్‌బాబు, గృహ నిర్మాణశాఖ ఎఇ వెంకటేశ్వరరావు, రెవెన్యూ అధికారి రంగారావు సమావేశంలో పాల్గొన్నారు. గ్రామంలో జగనన్న పథకంలో 88 మందికి స్థలాలు ఇచ్చి ఇళ్ళు మంజూరు చేశారు. ఇళ్ళ నిర్మాణంపై వీరు ఆసక్తి ఎందుకు చూపటంలేదంటూ ఒక్కొక్కరిని అడిగారు. వారు చెప్పిన సమస్యలను తెలుసుకున్న తహశీల్దార్ నిర్మాణాలపై అవగాహన కల్పించారు. సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈయనతోపాటు లబ్దిదారుల ఇళ్ళ నిర్మాణానికి తాము సహకారం అందిస్తామని సర్పంచ్ శాంతా రావు, వైసీపీ నాయకుడు సతీష్ తెలిపారు. దీంతో లబ్దిదారులు ఇళ్ళు నిర్మించుకునేందుకు ఆసక్తి చూపారు. త్వరలో నిర్మాణాలు చేపడతామని లబ్దిదారులు లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు.

కుక్కునూరులో సీపీఐ నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర- కుక్కునూరు: పునర్విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్ కి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో పాటు, ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు పూనుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న ప్రధాని మోడీ విశాఖ పర్యటనకు నిరసనలు తెలపాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు శుక్రవారం కుక్కునూరులో సిపిఐ కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పునర్విభజన చట్టం లోని ఏపీకి ప్రత్యేక హోదా హామీని అమలు చేయని ప్రధానమంత్రి మోడీ గో బ్యాక్ అంటూ సిపిఐ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య,మండల నాయకులు వరసా నాగేశ్వరరావు,ఉంగా,రవ్వా అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక ప్రభుత్వానికి గుణపాఠం చెప్పండి
- ఎమ్మెల్యే మంతెన రామరాజు

విశాలాంధ్ర - ఉండి : రైతు సోదరులంతా ఐక్యంగా పోరాడి రైతు వ్యతిరేక ప్రభుత్వానికి గుణపాఠం సిద్ధం కావాలని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు రైతులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాలలో ఆక్వా రైతులు నిరసన దీక్ష చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా ఉండి మండలం ఉండి కోట్ల ఫంక్షన్ హాల్ ప్రక్కన ఈనెల 14న ఉదయం గం.9 నుండి ఆక్వా రైతుల సమస్యలు, అధిక ధరలు, విద్యుత్ సబ్సిడీ ,మొదలగు వాటిపై ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆక్వా సాగు చేసిన ప్రతి రైతు సోదరులకు రూపాయి నరకే విద్యుత్ సబ్సిడీ అందించాలని, మేతల ధరలు తగ్గించి రొయ్య కు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రైతులు దగ్గర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి వెంటనే రైతుల ఖాతాలో నగదు జమ చేయాలన్నారు. రైతుల డిమాండ్ల సాధన కొరకై నిర్వహించిన నిరసన దీక్ష రైతులు అంతా ఐక్యంగా విజయవంతం చేయాలని కోరారు. రైతులను అప్పులు పాల చేసిన ఘనత వైసీపీకే దక్కిందని మండిపడ్డారు. రైతు పక్షపాతిని అని చెప్పి మాట తప్పం మడం తిప్పం అని ఆర్భాటంగా ప్రచారం చేసిన ముఖ్యమంత్రి జగన్ నేడు విద్యుత్ సబ్సిడీ ఇవ్వలేమని చేతులెత్తేయడం చేతకాని పాలనకు ప్రతీక అని ఎద్దేవా చేశారు. రైతు సోదరులు రైతు బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేసి రైతుల సత్తా చాటి చూపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దుంపగడప శ్రీనివాసరాజు, కరిమేరక శ్రీనివాసరావు, కట్టా రాంబాబు, మంతెన సాయిలచ్చిరాజు, దూసనపూడి రాంబాబు, కిన్నిర వెంకన్న, గురుగుబెల్లి సత్యనారాయణ, గంధం బుజ్జి, కాగిత బుజ్జి, పెద్దింటి బాబు, కొత్తకోట నాని, పాలపర్తి బాలాజీ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీలను నియమించాలి

– జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

విశాలాంధ్ర – భీమవరం : జిల్లాలో ఆసుపత్రుల అభివృద్ధి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి అభివృద్ధి నిధులను వినియోగించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ వైద్య శాఖ అధికారులతో ఆసుపత్రుల అభివృద్ధి నిధుల వ్యయంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రుల అభివృద్ధి నిమిత్తం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ద్వారా జిల్లాకు రూ.1.25 కోట్లు నిధులను మంజూరు చేయగా కేవలం రూ.30.45 లక్షల మాత్రమే ఖర్చు కావడంపై అసహనం వ్యక్తం చేశారు. ఒక్కొక్క పిహెచ్ సికి రూ.1.75 లక్షలు మంజూరు చేయడం జరిగిందని జిల్లాలో ఉన్న 32 పిహెచ్ సిలలో 12 పిహెచ్ సిలలో నిధులు అసలు ఖర్చు చేయనేలేదన్నారు. వెంటనే జిల్లాలోని పిహెచ్ సిలకు, అర్బన్ హెల్త్ సెంటర్లకు ఆసుపత్రుల అభివృద్ధి కమిటీలను నియమించి వారికి కేటాయించిన నిధులను వినియోగించాలన్నారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ డా.డి. మహేశ్వరరావు, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఎం వీరాస్వామి, డిపిఎంఓ డాక్టర్ సుగుణ రాజు, ఇంచార్జ్ ఎ.ఓ డాక్టర్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి

విశాలాంధ్ర–చాగల్లు: మండలంలోని చంద్రవరం శాఖా గ్రంధాలయం నందు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి గ్రామ పెద్దలు బండి సత్యనారాయణ ఉపాధ్యాయులు నెక్కంటి శ్రీనివాస్ పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రిగా స్వతంత్ర సమరయోధుడిగా ఆయన సేవలు మరువలేనివని అన్నారు. మొహిద్దీన్ అహ్మద్ అనేది ఆయన అసలు పేరు అని అబుల్ కలాం అనేది ఆయన బిరుదు అని ఆజాద్ ఆయన కలం పేరని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. సాయినాథ్ రెడ్డి పాఠకులు కాసాని వెంకటేశ్వరరావు నిడదవోలు సత్తిబాబు గ్రంథ పాలకులు కే సుమన్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సెమిస్టర్ 2 బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర తాళ్లపూడి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 8 తరగతుల విద్యార్థులకు భాషేతర పాఠ్యపుస్తకాలైన గణితం, పరిసరాల విజ్ఞానం లకు సంబంధించి 8361 పుస్తకాలను ఆయా ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మలకపల్లి స్టాక్ పాయింట్ వద్ద నుండి వారి వారి పాఠశాల లకు సొంత బైకులపై కొంతమంది ఆటోలపై తీసుకు వెళ్లారు. పుస్తకాల పంపిణీలో పార్ట్ టైం సిబ్బంది రేణుక, గంగాభవాని, రోజా, బాబు మరియు సి ఆర్ పి పద్మావతి, ఉపాధ్యాయులు నాని తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో కాక మలకపల్లిలో పుస్తకాల పంపిణీ చేయడం వలన సూరయ్యపేట, తాడిపూడి, రాగోలపల్లి, అన్నదేవరపేట తదితర పాఠశాలల వారికి ఇబ్బందిగా ఉంది. తాళ్లపూడిలో పంపిణీ చేస్తే ఎవ్వరికీ ఇబ్బంది ఉండదనే అభిప్రాయం ఉపాధ్యాయులు వెలిబుచ్చారు.

రైతు భరోసా కేంద్రాల్లో దాన్యం సేకరణ తీరును పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర–ఉంగుటూరు: రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం సేకరణ తీరు, పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆరా తీశారు. నారాయణపురం ఉంగుటూరులో రైతు భరోసా కేంద్రాలు, ధాన్యం కల్లాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ధాన్యం సేకరణ, యాప్ లో నమోదు తదితర సాంకేతిక సమస్యలపై ఆరా తీశారు. యాప్ లో నమోదు ప్రక్రియలో కలుగుతున్న చిన్న చిన్న సాంకేతిక సమస్యలపై సంబంధిత నిపుణులతో సమీక్షించారు. జేసీ అరుణ్ కుమార్, ఆర్ డీ వో పెంచల్ కిషోర్ పాల్గొన్నారు. ఆర్బికే కేంద్రాల వద్ద గోనే సంచులను పెంచాలని ఉంగుటూరు రైతులు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఉంగుటూరు రైతు భరోసా కేంద్రంలో ఇటీవల జరిగిన రైతులతో జరిగిన సభ రైతులు తమ గోడును గట్టిగా అధికారులు దృష్టికి తీసుకువెళ్లడం వలన అధికారులు స్పందించారు. గత రెండు రోజుల నుండి రాష్ట్ర, జిల్లా అధికారులు ఉంగుటూరు మండలంలో పర్యటిస్తూ రైతు పండించిన ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టారు. రైతు భరోసా కేంద్రాల వద్ద గోనెసంచులు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవలసిన పనిలేదని జిల్లా అధికారులు చెప్పడం జరిగింది. రెండో రోజు కూడా జిల్లా అధికారులు ఉంగుటూరు మండలంలో పర్యటించి దాన్యం సేకరణ ఎలా జరుగుతుందని తెలుసుకుంటున్నారు.

సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు అవలంభించాలి

- సప్తగిరి గ్రామీణ బ్యాంక్ రివిజనల్ మేనేజర్ బ్రహ్మయ్య....

విశాలాంధ్ర – ముదినేపల్లి : సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు అవలంబించాలని రివిజినల్ మేనేజర్ బ్రహ్మయ్య సూచించారు. ఆర్థిక , బ్యాంకింగ్ సంబంధిత అంశాలపై సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం (చిత్తూరు) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ముదినేపల్లి వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ మోసాలు అధికంగా జరుగుతున్నాయని ఈ మోసాలను అరికట్టడానికి ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు నుండి ఎవరు ఖాతాదారులకు ఏటీఎం , ఆధార్ నెంబర్ చెప్పమని అడగరని వాటిపై ఏ ఫోన్ వచ్చినా స్పందించవద్దన్నారు. ఈ అవగాహన సదస్సులో ఆర్థిక , అక్షరాస్యత , ఖాతాదారుల హక్కులపై అవగాహన , ఫిర్యాదుల పరిష్కారం విధానాలపై మహిళలకు వివరించారు. ఈ సదస్సులో తాసిల్దార్ కె శ్రీనివాస్ , ముదినేపల్లి బ్రాంచ్ మేనేజర్ ఆర్ దినేష్ , ఎస్ బి ఐ , కెడిసిసి , యు బి ఐ బ్యాంక్ మేనేజర్లు , డ్వాక్రా మహిళలు , పొదుపు సంఘాలు పాల్గొన్నారు.

కాకినాడ సెజ్‌లో 'స్వచ్ఛతా పఖ్వాడా

విశాలాంధ్ర – యు కొత్తపల్లి : స్వచ్ఛతా పఖ్వాడాలో భాగంగా కాకినాడ సెజ్‌లో శుక్రవారం వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. కాకినాడ సెజ్‌లో భారతదేశ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, డెవలప్మెంట్ కమిషనర్ విశాఖపట్నం సెజ్ వారి ఆదేశాల ప్రకారం వారి కార్యాలయం మరియు ప్రాజెక్టులో ఉన్న అన్ని కార్యాలయాలు, పాఠశాలలో 'స్వచ్ఛతా పఖ్వాడా 2022'ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరుడ సీతారామయ్య, కాకినాడ సెజ్ ప్రాజెక్ట్ హెడ్ వారు పాల్గొని తన బృందంచే మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉదేశ్యాన్ని కంపెనీ ఉద్యోగులకు వివరిస్తూ పాటించవలసిన అవసరాన్ని తెలియచేసారు. ఈ పఖ్వాడా సందర్భంగా, కాకినాడ సెజ్, పరిధిలోని ఏ వినగరం మరియు సెజ్ పరిసర గ్రామాలలో పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలు, ఏవి నగరం ప్రభుత్వ పాఠశాలలో డేంటల్, జనరల్ వైద్య కేంద్రాలను నిర్వహించింది. ఈ శిబిరంలో డా అడ్డాల సత్యనారాయణ దంత వైద్య నిపుణులు, డా కె మౌనిక రెడ్డి, డా కె అంకిత ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు. అలాగే ఆరోగ్య కేంద్రం, హరే కృష్ణ వారి సెంట్రల్ కిచెన్ మరియు గడ్డిపేట ప్రభుత్వ ఉన్నత పాటశాలల యందుచెట్లు, మొక్కలు నాటడం, స్కిట్ ప్రదర్శనలు, పరిశుభ్రతపై అవగాహన కోసం ప్రత్యేక ర్యాలీ, డ్రాయింగ్ పోటీలు మొదలైన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవి నగరం గ్రామ పెద్దలు కొయ్య శ్రీను, సెజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన అబుల్ కలాం ఆజాద్

– జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

విశాలాంధ్ర – భీమవరం : మౌలానా అబుల్ కలాం ఆజాద్, శ్రీకనకదాసు జీవితాల నుండి మంచి విషయాలు తెలుసుకుని వాటిని ఆచరణలో పెట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ , శ్రీకనకదాసు జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా జిల్లా కలెక్టరు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యలో ఎన్నో విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకొచ్చారని కలెక్టర్ తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 11 సంవత్సరాలు విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని, మైనార్టీ విద్య, వెనుకబడిన వారి విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఆయన విద్యలో చేసిన సంస్కరణలు భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. శ్రీకనకదాసు బాగా చదువుకొని అత్యుత్తమ స్థానానికి వెళ్ళగలిగారని అటువంటి మహనీయులను గుర్తుపెట్టుకుని ఏదో ఒకటి సాధించి మనలను గుర్తింపు తెచ్చుకునే విధంగా కృషి చేయాలని కలెక్టర్ అన్నారు . శ్రీ కనకదాసు కర్ణాటకలో గొప్ప భక్తుడని , ఆధునిక కవి, తత్వవేత్త , సంగీత కారుడు , స్వరకర్త అని కలెక్టర్ తెలిపారు. కన్నడ భాషలో రచించిన కీర్తనలు వలన మంచి ప్రాచుర్యం పొందారని ఆమె అన్నారు. ఇతర హరిదాసులాగే ఇతను కీర్తనలో సాధారణ కన్నడ భాషను ఉపయోగించారని తెలిపారు. చిన్న వయసులోనే అతను నరసింహ స్తోత్రం , రామధ్యయ మంత్రం , మోహన తరంగిణి అనే కవిత్వాలను రచించించారని అన్నారు. కనకదాసు సామాన్యులకు అర్థమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు చేస్తూ కీర్తనల్లో రాస్తు , వేదాంతాన్ని అభ్యసించిన గొప్ప కృష్ణ భక్తుడన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈ వో శ్రీరామ్ , 15 పాయింట్ల ప్రోగ్రాం మెంబర్ లాల్ జైన్ , సమగ్ర శిక్ష ఏపీసి శ్యాంసుందర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గణపతి రావు , మైనార్టీ సంక్షేమ శాఖ మూర్తి , జిల్లా అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ జోక్యంతో పేదలకు న్యాయం జరుగుతుందా ?

– కలరాయనగూడెం భూవివాదంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర – లింగపాలెం : కలరాయనగూడెంలో తరతరాలుగా సర్వే నెంబర్ 269లోని 1290 ఎకరాలు పేదల సాగులో ఉన్న భూమి కలెక్టర్ జోక్యంతో అర్హత వస్తుందని సాగుదారులు ఆశపడుతున్నారు. ఒకప్పుడు ఈ భూమి ఎస్టేటుగాను, ఇప్పుడు అసైన్డ్‌భూమిగా రికార్డులలో నమోదైందని స్థానికులు అంటున్నారు. ఈ భూములపై ఆధారపడిన స్థానికులైన దాదాపు 500 కుటుంబాల వారు ఈ భూములలో వర్షాధార పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఇది అటవీ భూమి అంటూ అటవీ శాఖ అధికారులు సాగుదారులను ఇబ్బందులకు గురిచేయటం, పంటలను ధ్వంసం చేసి కేసులు బనాయించడటం జరుగుతుంది. దీనిపై సాగుదారులు హైకోర్టును ఆశ్రయించటంతో వీరికి అనుకూలంగా తీర్పు వచ్చింది. అయినా అటవీశాఖ నుంచి ఇబ్బందులు తప్పటంలేదు. ఇదిలా ఉండగా ఈ భూమి తనదేనంటూ జి.సత్యనారాయణ అనే వ్యక్తి కొంతకాలంగా స్థానికులను మభ్యపెట్టి ఈ భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తుండటంతో ప్రజలు అడ్డు చెప్పారు. అటవీ, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా ఈ భూమిని రీసర్వే చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. రీ సర్వే చేసి భూములను స్వాధీనం చేసుకునేందుకు ఒక వ్యక్తి ప్రయత్నాన్ని ఆపించేందుకు స్థానిక సర్పంచ్ చల్లగొళ్ళ రవిబాబు ముందుకొచ్చి స్థానికులకు అండగా నిలిచారు. ఈయన చొరవతో మండల వైసీపీ అధ్యక్షులు ముసునూరు వెంకటేశ్వరరావు, దళిత నాయకులు చొక్కా ఇస్తరయ్య కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను కలిశారు. ఈ భూమికి సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు. ఎన్నో ఏళ్ళుగా సాగు చేసుకుంటున్న పేదలకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పేదలకు అన్యాయం జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ ఇచ్చిన హామీతో స్థానికులు ఊరట చెందారు. ఈ భూములను రీసర్వే చేసే విషయంలో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. వీటిని విశాలాంధ్ర ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. కలెక్టర్ హామీతో గ్రామంలో ప్రశాంతత నెలకొంది.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

విశాలాంధ్ర – ముదినేపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు రైతులను కోరారు. మండలంలోని చిగురుకోట గ్రామంలో ఆర్ బి కె కేంద్రంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎం.ఎల్.ఎ డిఎన్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు అన్ని సౌకర్యాలు ఆర్ బి కే లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధాన్యం 17తేమ శాతాన్ని సడలించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ తో మాట్లాడారు. 75 కిలోల ధాన్యానికి సాధారణ ధర రూ 1530 , గ్రేడ్ ఏ రకం 75కిలోలకు రూ1540 ధర ఇవ్వడం జరుగుతుందన్నారు. గోనె సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య , కరేటి గోవిందరాజులు , ఏవో వేణుమాధవ్ , ఎంపీడీవో కార్యాలయసూపరిడెంట్ రమణ బాబు , రైతులు పాల్గొన్నారు.

ఏపీలో ప్రధాని మోదీ పర్యటనను వ్యతిరేకిస్తూ సీపీఎం నిరసన

విశాలాంధ్ర – పెద్దాపురం : ఏపీకి ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏపీలో పర్యటించడాన్ని నిరసిస్తూ శుక్రవారం పెద్దాపురం పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని విభజించినప్పుడు తిరుమల వెంకన్న సాక్షిగా ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు, పదేళ్లు అన్న నరేంద్ర మోడీ ఇచ్చిన హామీను తుంగలోకి తొక్కారన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేసి ఏపీలో విశాఖపట్నం పర్యటనకు వచ్చిన మోడీ పర్యటన బాధ్యతలను వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు భుజాన వేసుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి, నరేంద్ర మోడీ పర్యటనను వ్యతిరేకించాలని సూరిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కేదారి నాగు, డి కృష్ణ,కూనిరెడ్డి అప్పన్న, కె క్రాంతి కుమార్, పెంటయ్య చల్లా విశ్వనాథం,యాసలపు రమేష్,మరిడియ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పని అనుభవం శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర – చాగల్లు: హార్టికల్చర్ విద్యార్థులు గ్రామాల్లో ఉంటూ గ్రామీణ పని అనుభవం తో రైతులతో పాటు ఉద్యానవన పంటల్లో వివిధఅంశాలపై మూడు నెలలుగా సాధించిన అనుభవాన్ని భవిష్యత్తులో సద్వినియోగం చేసుకోవాలని హార్టికల్చరల్ డీన్ డాక్టర్ పద్మావతి ముఖ్య అతిగా పాల్గొని అన్నారు శుక్రవారం చాగల్లు మండలం నెలటూరు సీతారామస్వామి కళ్యాణ మండపంలో పార్వతీపురం వెంకటరామన్న గూడెం ఉద్యానవన కళాశాల విద్యార్థులు 40 మంది ఏర్పాటుచేసిన వ్యవసాయ ఉద్యానవన పంటల ప్రదర్శనను ఆయన ప్రారంభించి అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉద్యానవన పంటలు ఆవశ్యకతను తక్కువ కాలంలో నాణ్యమైన మేలైన పంటలు దిగుబడి సాధించేవిధానం తెగుళ్ల నివారణకు చేపట్టవలసిన చర్యలు గురించి రైతులకు ప్రదర్శనలో వివరించారు. డ్రోన్ ద్వారా పురుగు మందులు చల్లే డ్రోన్ ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు .విస్తరణ సంచాలకులు ఈ కరుణశ్రీ ప్రధాన శాస్త్రవేత్త జి రామానందం డాక్టర్ కె. మమత అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవి అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగలక్ష్మి ఉదయశ్రీ సుశీల అధికారి శ్రీనివాసరావు అభ్యుదయ రైతులు కోడూరి రామకృష్ణ శ్రీనివాస్ గెడా శ్యాంసుందర్, పూడి అచ్యుతరామ్ ప్రసాద్, ముళ్ళపూడి మురళి తదితరులు పాల్గొన్నారు.

హత్య నేరం కప్పిపుచ్చడం కేసులో జీవిత ఖైదు

విశాలాంధ్ర – కరప : హత్య నేరం కప్పిపుచ్చుటం కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు, మూడు సంవత్సరాలు జైలు శిక్ష ఐదువేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ కేసు పూర్వ పర్వాలు ఈ క్రింది విధంగా వున్నాయి. కరప మండలం కరపగ్రామం పేకేటి సూర్యనారాయణ సన్నాఫ్ రాముడు పేపకాయలపాలెం గ్రామానికి చెందిన నాగలక్ష్మితో 2019లో వివాహం జరిగింది. నాగలక్ష్మికి వివాహానికి ముందే ప్రియుడు కర్రీ రాధాకృష్ణ సన్నాఫ్ అప్పారావు అనే యువకునితో సంబంధం ఉండడంతో ఒక పథకం ప్రకారం పెనుగుదురు గ్రామం లేఅవుట్లో సూర్యనారాయణ హత్య చేసి పంట బోదులో నెట్టివేయడంతో ఈ విషయాన్ని మృతిని భార్య పేకేటి నాగలక్ష్మి కప్పిపుచ్చి ప్రియుడు రాధాకృష్ణకు సహకరించడంతో ఈ కేసును అప్పటి ఎస్సై అప్పలరాజు 127/2019 ఐపిసి 302, 201 కేసు నమోదు చేయగ సీఐ పీ. ఈశ్వరుడు కేసును దర్యాప్తు చేసి కూపి లాగడంతో ముద్దాయిలు బయటపడ్డారు వీరికి జిల్లా నాలుగవ అదనపు సెషన్స్ కోర్టులో సీఐ ఆకులు మురళీకృష్ణ చార్జీ షీటు దాఖలు చేయగా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వై కమలాదేవి కేసు వివరాలు సాక్షాదారాలు పూర్తిగా రుజువు కావడంతో ముద్దాయిలకు జీవిత ఖైదు, 5000 జరిమానా, వ మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించుట జరిగింది. దీనిపై జిల్లా ఎస్పీ ఎం రవీంద్రబాబు కేసు దర్యాప్తు చేసిన సిఐ లను అభినందించారని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

రోడ్డుపై తండ్రిని వదిలిన కుమారులు

– మానవత్వం చాటుకున్న తాతాజీ



విశాలాంధ్ర – పాలకొల్లు : పాలకొల్లు పట్టణం 18 వ వార్డు సచివాలయం ప్రాంతంలో ముగ్గురు కొడుకులు ఉండి కూడా నడిరోడ్డు మీద తండ్రిని వదిలేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బాధిత తండ్రి మంచులో సమీపంలోని ఓ సిమెంట్ బల్ల మీద అనామకుడిలా నివాసం ఉంటున్నాడన్న విషయం వైసిపీ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి, డిసిఎంఎస్ చైర్మన్ మాజీ యడ్ల తాతాజి చెవిన పడింది. విషయం తెలిసిన తాతాజీ వెంటనే వృద్ధుడు ఉన్న ప్రాంతానికి చేరుకుని బాధిత తండ్రి అయిన నామాల సత్యనారాయణతో మాట్లాడారు. పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనిచేసుకుని సంపాదించే డబ్బంతా ప్రతి నెలా కొడుకులు వచ్చి తీసుకెళ్ళేవారని, ఇపుడు వయసు మీద పడడం, ఏ పనీ చేయలేక పోతూండడంతో, ఇలా రోడ్డు మీద వదిలేశారని తాతాజీ వద్ద బాధిత తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. మానవతా దృక్పథంతో స్పందించిన తాతాజీ పాలకొల్లు మండల తహసిల్దార్ జి. మమ్మీకి ఫిర్యాదు చేసారు. ఆమెకు విషయం తెలియజేసి, హుటాహుటిన బాధితుడికి వైద్యం అందించే నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి స్వయంగా ఆటోలో తీసుకుని వెళ్లారు. ఆసుపత్రిలో జాయిన్ చేశారు. అనంతరం వృద్ధుడి కొడుకులకి సమాచారం ఇచ్చారు. తాతాజీ మాట్లాడుతూ వృద్ధుడి కొడుకులు చేసిన పని ఎంత మాత్రం హర్షించదగ్గ విషయం కాదని అన్నారు. వెంటనే వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని అప్పుడు కూడా వారు స్పందించకపోతే వృద్ధాశ్రమంలో చేర్చాలని, అందుకు అయ్యే ఖర్చు తానే స్వయంగా భరిస్తానని యడ్ల తాతాజి తెలిపారు. వయసులో ఉన్నపుడు బిడ్డల భవిష్యత్తు కోసం రెక్కలు ,ముక్కలు చేసుకుని వారిని ప్రయోజకులని చేస్తే రెక్కలు వచ్చిన తర్వాత తండ్రిని నడిరోడ్డు మీద వదిలేసే ఇటువంటి వ్యక్తులు సమాజానికి ప్రమదకరమని తాతాజి వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో కొరగింజల శ్రీను, పసుపులేటి వీరాస్వామి , కొరగింజల హనుమంతు, దొంగ సతీష్, సనమండ శాస్త్రి, చెన్ను విజయ్, తలుపూరి భుజంగారావు, పిల్లా అప్పాజి పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి

విశాలాంధ్ర–కైకలురు : అర్హులై ఇంటి స్థలాలు పొంది ఇంటి నిర్మాణాలు ఇంకా మొదలుపెట్టని లబ్ధిదారులు ఈ నెలాఖరు లోగా పునాదులు వేసుకుని పనులు ప్రారంభించుకోవాలని ఇళ్లు కట్టుకుని మీరు సుఖంగా జీవించాలన్నదే జగనన్న ఆశ ఆశయం అని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ఇంటి స్థలాల లబ్ధిదారులను ఉద్దేశించి అన్నారు. కైకలూరు మండల ఎంపీపీ అడవి కృష్ణ,సర్పంచ్ డి ఎం నవరత్నకుమారి ల ఆధ్వర్యంలో కైకలూరు పట్టణం లోని వై ఎస్ ఆర్ జగనన్న గ్రీన్ విలేజ్ లో ఇంటి పట్టాలు పొందిన అక్కచెల్లమ్మ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీకృష్ణ, హౌసింగ్ ఏఇశేఖర్,ఏ పి ఒ శరణ్, ఆ ఐ.ప్రసాద్, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్,, వైస్ మార్కెట్ యార్డ్ చైర్మన్ జంపన కొండరాజు,పిచ్చికల జయసుధారాణి,పిచ్చికల శివరమ్మ, బుర్ల సత్యనారాయణ, వాలంటరీలు, సచివాలయం, ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

చింతపర్రు సర్పంచ్ ను పరామర్శించిన జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర – పాలకొల్లు: చింతపర్రు గ్రామ సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు ఇటీవలే బైక్ ఏక్సిడెంట్ కు గురై ఆసుపత్రి లో చికిత్స పొంది తన స్వగృహానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ శుక్రవారం స్వయంగా సర్పంచ్ పెద్దిరాజు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఉప సర్పంచ్ బింతిరాజు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జిన్నూరులో 104 వైద్య సేవలు

విశాలాంధ్ర – పోడూరు: జిన్నూరు గ్రామంలో 104 వైద్య సేవలను స్థానిక ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో స్థానిక ప్రజలకు అందించారు. 104 వైద్యురాలు డా. యాంద్ర నామగిరి, మెడికల్ ఆఫీసర్ ఎల్ కామరాజు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మొత్తం 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డా. నామగిరి తెలిపారు. ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు 104 సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర – భీమవరం : మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగడంతోపాటు, విద్యా, ఆరోగ్యంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి కోరారు. శుక్రవారం స్థానిక డి ఆర్ డి ఏ కార్యాలయంలో తొలి జిల్లా స్థాయి మహిళ జిల్లా సమైక్య సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మహిళలు పారిశ్రామికవేత్తలుగా, ఆరోగ్యవంతులుగా, తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే మూడు అంశాలలో అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశం నుంచే మార్పుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఈ మూడు అంశాలలో అభివృద్ధి చెందే విధంగా జిల్లా సమైక్య మహిళలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టరు యం యస్ యస్ వేణుగోపాల్, డి పి యం లు కె. శ్రీనివాస్, డి. వేంకటేశ్వర రావు, యస్. కుసుమ కుమారి, పాలెం అరుణ కుమారి, ఏ పియం లు,యం యస్ ఓ బి యస్ లు , తది తరులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ప్రభుత్వం

– మాజీ ఎమ్మెల్యే జయ మంగళ

విశాలాంధ్ర – కలిదిండి : సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రజలపై పన్నుల రూపంలో బాదుడే బాదుడు కార్యక్రమంను జగన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని మాజీ ఎమ్మెల్యే జయమంగళ. వెంకట రమణ అన్నారు. శుక్ర వారం మండలంలోని పోతుమర్రు పంచాయతీ పరిధిలో గొల్లగూడెం గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రహదారులు అధ్వానంగా మారినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు. గ్రామాల అభివృద్ధి శూన్యం గా మారిందని అన్నారు. గ్రామాలలో స్వచ్ఛమైన ప్రజలకు త్రాగునీరు కూడా అందని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఏ రహదారి చూసిన గుంతల మయంగా మారడంతో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికలలో టిడిపి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోకల. జోగిరాజు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేని. శ్రీనివాస్ చౌదరి, నంబూరి. భీమరాజు, మేకా. విజయ్, మన్నే ఏసుబాబు, గూడవల్లి. శ్రీనివాసరావు, గుర్రాజు, యాళ్ల .కృపారావు, సొనబోయిన. విష్ణుమూర్తి, లంకా. రత్నారావు, కూరేళ్ల. ఏడుకొండలు, మేక. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్....

విశాలాంధ్ర – భీమవరంటౌన్ : వీరవాసరం మండలంలో అధికలోడు ,లో వోల్టేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కారానికి రెండు కోట్ల 68 లక్షల నిధులను మంజూరు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. భీమవరం విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి వేంద్ర, నవుడూరు, అండలూరు, కొనితివాడ మీదుగా 33 కెవి లైన్ వెళుతుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నియోజకవర్గంలో అధిక లోడు లో వోల్టేజ్ సమస్యను అధిగమించడానికి ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ప్రతి గృహానికి నాణ్యమైన విద్యుత్ను అందిస్తామని పేర్కొన్నారు. గతంలో తీర గ్రామాలలో లో వోల్టేజ్ సమస్య ఎక్కువగా ఉండేదని అన్నారు .అయితే తమ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత ఈ సమస్యను అధిగమించడం జరిగిందన్నారు. ముఖ్యంగా కరెంటు కోతలు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. వీరవాసరం మండలంలోని ప్రజలు అధికలోడు, లో వోల్టేజ్ సమస్యతో గత కొన్ని సంవత్సరాలు గా ఇబ్బందులు పడుతున్నారని, త్వరలోనే వారికి ఆ ఇబ్బందులు తొలుగుతాయని అన్నారు. ఈ సమావేశంలో డి ఈ పి శ్రీనివాస్ ,ఏ ఈ రవికుమార్ వర్మలు పాల్గొన్నారు.

'నాడు-నేడు' పనులకు పూజ

విశాలాంధ్ర–ఎటపాక : నాడు నేడు పనులను ఎటపాక మండలం చింతల చెరువు లో పూజ కార్యక్రమం నిర్వహించారు . స్థానిక సర్పంచ్ కృష్ణ, ఎంపిటిసి కంటే రాజు , ప్రధానోపాధ్యాయులు పుల్లమ్మ చేతుల మీదుగా పూజా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పి ఎమ్ సి చైర్మన్ పుల్లమ్మ, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.